# కర్నూలు | నంద్యాల



వార్త



7 ఫిబ్రవరి 2023 | మంగళవారం | పేజీలు 4


## ప్రభుత్వ ఉద్యోగి అధికారులు ముఖ అధారిత హాజరు తప్పనిసరి

- స్పందన వినతులు తక్షణమే పరిస్కరించాలి
- నంద్యాలజిల్లా కలెక్టరు

**నంద్యాల, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** ప్రతివారంలో స్పందనలో 2 వేలకు పైగా దరఖాస్తులు వస్తున్నాయని ప్రతి అర్జీకి ఖచ్చితమైన పరిష్కారం చూపేందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో ప్రజాసమస్యల పరిష్కారం వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ అదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోని అధికారులు సిబ్బంది ప్రతిఒక్కరు ముఖ అధారిత హాజరు తప్పనిసరిగా చేయాలని కలెక్టరు అదేశించారు. స్పందన కార్యక్రమంలోని భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వస్తున్నాయని రెవిన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వాటిని పరిశీలించి డిస్పోజ్ చేయాలని సూచించారు. బియాండ్‌ఎస్ఎల్ఎలో ఉన్న ధరఖాస్తులను నిర్ణిత కాలవ్యవధిలోగ పరిష్కరించాలని, టాప్‌ఫోర్ సర్వీసుల్లో రేషన్‌కార్డులు, పెన్షన్‌కు సంబంధించి పెండింగ్ అంశాలు, టాప్-10 సర్వీసుల్లో పెండింగ్‌లోలో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ అంశాలను పరిష్కరించి క్లియర్ చేయాలన్నారు. వార్తపత్రికల్లో ప్రచురితమయ్యే వ్యతిరేకవార్తలకు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించి యాక్షన్‌టెకెన్ రిపోర్టులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులకు కౌంటర్ ఫైల్ చేయడంతోపాటు ఉత్తరువ్ లను అమలుపరచాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు డోన్ మండలం జగదుర్తికి చెందిన నివాసి రామచంద్రుడు కుమార్తె లహరి డోన్‌లోని గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. దసరా పండుగ సెలవులకు వచ్చి అనారోగ్య



కారణంతో మూడు నెలలు పాఠశాలకు వెళ్లలేదని అనంతరం పాఠశాలకు వెళ్లితే చేర్చుకోలేదని మా కూతురు అకడమిక్ సంవత్సరం దెబ్బతినకుండా చూడాలని కలెక్టరును కోరారు. ఈకార్యక్రమంలో 250 మంది అర్జీదారులు తమసమస్యలపై కలెక్టరుకు, జేసికి ధరఖాస్తులు సమర్పించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు నిశాంతి, డిఆర్వో పుల్లయ్య, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.




# మున్సిపాలిటీలో.. కరప్షన్ కింగ్‌లు..!

- ఒక్కో పనికి.. ఒక్కో రేటు
- పర్సంటేజీలు ఇవ్వనిదే ఫైల్ కదలదా.?
- బిల్లు మంజూరులో..అధికారి చేతివాటం
- ఖజానాకు గండికొడుతున్న అధికారులు
- కొరవడుతున్న అధికారుల పర్యవేక్షణ



"మన దేశంలో అడుగడునా లంచం.. మునిసిపాలిటీ నీళ్లు రావటానికి లంచం.. ఇళ్లు కట్టడానికి లంచం.. కరెంట్ ఇవ్వటానికి లంచం..ఆ కరెంట్ తియ్యకుండా ఉండటానికి లంచం..రేషన్ కార్డుకి లంచం..రేషన్ తీసుకొవడానికి లంచం..రైతులకు రుణాలు ఇవ్వాలంటే లంచం..ఆ రుణాలు కట్టలేని పరిస్థితిల్లో ఆస్తులు నిలుపుకోవాలంటే లంచం.. హస్పటల్లో బెడ్ కు లంచం..తినే బ్రెడ్‌కు లంచం.. ఆడపడుచు ఆపరేషన్ లేకుండా సుఖంగా ప్రసరించాలంటే లంచం..బర్త్ సర్టిఫికేట్‌కి లంచం.. డెత్ సర్టిఫికేట్‌కి లంచం.. మనిషి పుట్టిన దగ్గర నుంచి చచ్చే దాక లంచం..లంచం..లంచం.. అగ్గి పెట్టెల దగ్గర నుంచి రైళ్లు పెట్టెల దాకా అవినీతి నడుస్తుంటే..బ్రతుకు రైళ్లు ఏ పట్టాలు మీద నడపాలి సారి అని మెగాస్టార్ చిరంజీవి చెప్పిన డైలాగ్ పలువురి అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. ఎమ్మిగనూరు మునిసిపల్ కార్యాలయంలో మాత్రం అవినీతి రాజ్యమేలుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలాంటి అవినీతి అధికారులకు కళ్లెం వేసేందుకు **ఠాగూర్ సినిమా లాంటి నిజమైన మనిషి** రావాలని ప్రజలు కోరుతున్నారు..

2లో

**ఎమ్మిగనూరు ,ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పురపాలక సంస్థ అత్యంత ఖరీదైన సంస్థగా మారిపోయింది. ప్రతి విభాగం మామూళ్ల తోనే ముడిపడి ఉంది. ఇక్కడి నుంచి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే సంగతి దేవుడెరుగు.! అధికారులు,సిబ్బంది జేబులు మాత్రం ఫుల్‌గా నిండిపోతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్కడ చూసినా పైసలు ఇవ్వనిదే ఫైల్ కదిలించే పరిస్థితి కనిపించడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇంజనీరింగ్ విభాగం సిమెంట్ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, తదితర నిర్మాణల పనులు చేపడుతోంది. అంతే కాకుండా పురపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కువగా ఇంజనీరింగ్ విభాగం అధికారుల ఆధ్వర్యంలోనే జరుగుతాయి. అయితే, అంతా జరిగేతి ఇక్కడే.! ఈ విభాగంలో ఏని చేయాలన్నా.. ముడుపులు ఇవ్వాల్సిందేననే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాదు కాం ట్రాక్టర్లకు పని దక్కాలన్నా..చేసిన పనులకు బిల్లులు రావలన్నా..పర్సేంటేజీలు ఇవ్వాల్సిందే అన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలా ఇంజనీరింగ్ విభాగం అధికారులకు కాసులు కురిపిస్తోందని ప్రజలు చర్చించుకుంటున్నారు. దీంతో ఇదే అదునుగా పనులు దక్కించుకుంటున్న కాంట్రాక్టర్లు తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. అడిగిన ప్రతి అధికారికి పర్సేంటేజీలు ముట్ట జెప్పి వారిని మౌనం చేస్తున్నట్లు సమాచారం. పనులు చేశామంటూ ఫోటోలు చూపించి బిల్లులు చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# సచివాలయాలు పూర్తయ్యేదెన్నడో..!



- పడకేసిన సచివాలయ భవనాల నిర్మాణ పనులు
- ఏళ్లు గడిచినా మొండి గోడలే దర్శనం
- గ్రామాల్లో కుంటుపడుతున్న అభివృద్ధి

**తుగ్గలి,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** గ్రామ సచివాలయ వ్యవస్థతోనే మెరుగైన పాలన సాధ్యమని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం సచివాలయాలకు భవనాలు నిర్మించడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కనిపిస్తోంది. మండలంలో గ్రామ సచివాలయ నూతన భవన నిర్మాణాలు పడకేశాయి. నిర్మాణ పనులు ఎంతో ఆర్బాటంగా అట్టహాసంగా ప్రారంభించారు. ఆపై చేతులెత్తేశారు. ఇది మండలంలో ప్రభుత్వ భవనాల దుస్థితి. సచివాలయ నూతన భవనాల నిర్మాణం అర్థాంతరంగా మద్యలోనే నిలిచిపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతోందని పలువురు విమర్శిస్తున్నారు. మండల 18సచివాలయాల వ్యాప్తంగా 18సచివాలయాల నూతన భవనాలు నిర్మాణాలు చేపట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అధికారులు నిర్లక్ష్యంగా గుత్తేదారులు, నాయ కులు ఇష్టారాజ్యంగా వ్యవహరించ డంతో 18సచివాలయాలకు గాను మండలంలో ఒకేఒక్క సచివాలయం మాత్రమే ప్రారంభోత్సవానికి నోచుకుంది. మిగిలిన 17సచివాలయాల్లో 3 సచివాలయాల పనులు పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉన్నాయి. అయినప్పటికీ ప్రారంభానికి మాత్రం నోచుకోవడం లేదు. అలాగే మరో 14సచివాలయాలు వాటి నిర్మాణపు పనులు వివిధ దశల్లో మద్యలోనే నిలిచిపోయాయి. దీంతో ప్రభుత్వం ఏర్పడి మూడున్నరేళ్లు కావస్తున్నా సచివాలయాలు మాత్రం పలుచోట్ల అధికారుల నిర్లక్ష్యం కారణంగా గుతేందారులు సచివాలయ ని2లో పనులు నిలిపివేయడంతో గ్రామాల్లో సచివాలయాలు మొండి గోడలే దర్శనమిస్తూ గ్రామాల అభివృద్ధి కుంటుపడు తుందని ప్రజలు చర్చించుకుంటు న్నారు. మండల పరిధిలోని రాంకొండ గ్రామ నూతన సచివాలయ భవనం కూడా అసంపూర్తిగా సా..గుతూ గోడల స్థాయిలో అర్థంతరంగా నిలిచిపోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సచివాలయ నిర్మాణపు పనులను వేగవంతం చేయాలని ఆ గ్రామప్రజలు కోరుతున్నారు.

## శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు కలెక్టరు, ఎస్పీని అహ్వానించిన శ్రీశైలం ఇఓ



**నంద్యాల, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** మహాశివరాత్రి ఉత్సవాలను పురష్కరించుకొని శ్రీశైలంలో శ్రీభ్రమరాంభ మల్లిఖార్జునస్వామి వారి శివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైలం రావాలని దేవస్థానం ఇఓ లవన్న జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్‌కు, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిలకు సోమవారం అహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 11వ తేది నుంచి 21వ తేది వరకు శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యాలయాలకు వచ్చిన ఇఓ సాంప్రదాయంగా వేదపండితుల అశీర్వవచనాలతో అహ్వానం అందించారు. అనంతరం స్వామివారి ప్రసాదం అందించారు. ఉత్సవాలను జయప్రదం చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## ఆడపిల్లల ఆర్థిక భద్రత కల్పించడమే..
# ప్రభుత్వ లక్ష్యం..!

- పసుపుల గ్రామంలో సుకన్య సమృద్ధి యోజన స్కీమ్‌పై .. అవగాహన సదస్సు
- పోస్టల్ ఐపివో స్వామినాయక్



**కర్నూలు,ఫిబ్రవరి6, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పోస్టాఫీసు నందు ఆడ పిల్లల కోసం ప్రత్యేకమైన సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ అందిస్తోంది. ఈ స్కీమ్ పదేళ్లలోపు ఆడ పిల్లలకు మాత్రమే వర్తిస్తుంది. ఇందులో చేరడం వల్ల పలు ప్రయోజనాలు పొందొచ్చని.. పోస్టల్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు... సోమవారం పసుపుల గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడంఉజరిగిందని పోస్టల్ ఇన్‌స్పక్టర్ (ఐపీవో) స్వామినాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాల పథకాలు అందిస్తోంది. వీటిల్లో ఆడ పిల్లల కోసం కూడా ప్రత్యేకమైన స్కీమ్ ఒకటి అందుబాటులో ఉంది. అదే సుకన్య సమృద్ధి యోజన పథకం. ఈ పథకం కేవలం అడ పిల్లలకు మాత్రమే వర్తిస్తుంది. అమ్మాయిలకు ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పోస్టల్ ద్వారా ఈ పథకాన్ని తీసుకువచ్చిందని .. పదేళ్లలోపు వయసు ఉన్న వారు మాత్రమే పథకంలో చేరడానికి అర్హులు. అందువల్ల మీ ఇంట్లో కూడా చిన్న పిల్లలు ఉంటే వెంటనే ఈ స్కీమ్‌లో చేర్పించండి. ఒక ఇంట్లో గరిష్టంగా ఇద్దరు అమ్మాయిలు ఈ స్కీమ్ కింద చేరొవచ్చునని.. మీ పసుపుల గ్రామ పోస్టాఫీస్‌కు వెళ్లితే సరిపోతుందని. పాన్ కార్డు, ఆధార్ కార్డు, పాప ఫోటోలు, పాప ఆధార్ కార్డు, పాప బర్త్ సర్టిఫికెట్ అందజేయాల్సి ఉంటుందని .. ఒక ఆర్థిక సంవత్సరంలో ఈ స్కీమ్‌లో గరిష్టంగా రూ.1.5 లక్షల వరకు డిపాజిట్ చేసుకోవచ్చు. అంటే నెలకు రూ.12,500 వరకు డిపాజిట్ చేయొచ్చు. ఇకపోతే మీరు నెల నెలా ఎంత డబ్బులు ఇన్వెస్ట్ చేస్తారనేది మీ ఇష్టం. ఎంతైనా చేసుకోవచ్చు. కేవలం రూ.250తో సుకన్య అకౌంట్ తెరవొచ్చు. సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ తెరిచిన తర్వాత 15 ఏళ్ల పాటు డబ్బులు ఇన్వెస్ట్ చేస్తూనే వెళ్లాలి. తర్వాత డబ్బులు కట్టాల్సిన పని లేదు. సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ మెచ్యూరిటీ కాలం 21 ఏళ్లు. అమ్మాయికి 18 ఏళ్లు వచ్చిన తర్వాత కొంత డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చు. 21 ఏళ్ల తర్వాత పూర్తి డబ్బులు పొందొచ్చు. సుకన్య సమృద్ధి యోజన పథకంపై ప్రస్తుతం 7.6 శాతం వడ్డీ రేటు లభిస్తోంది. ఈ వడ్డీ రేటు ఎప్పటికీ ఒకేలా ఉండదు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం వడ్డీ రేట్లను సమీక్షిస్తూ ఉంటుంది. అందువల్ల వడ్డీ రేట్లు పెరగొచ్చు. లేదంటే తగ్గొచ్చు. కొన్ని సందర్భాల్లో వడ్డీ రేట్లు నిలకడగా కూడా కొనసాగవచ్చు. సుకన్య సమృద్ధి యోజన పథకంలో డబ్బులు పెట్టడం వల్ల పన్ను మినహాయింపు ప్రయోజనాలు కూడా పొందొచ్చు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కింద ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.1.5 లక్షల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు. అందువల్ల ఉద్యోగం చేసే వారికి ఈ స్కీమ్ చాలా అనువుగా ఉంటుందని గ్రామ ప్రజలు ఈ స్కీంను సద్వినియోగం చేసుకోగలరని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో శివసంకర్ మేల్‌వోవర్సీస్ , మమత పసుపుల పోస్టుమాస్టర్ గ్రామ పెద్దలుపాల్గొన్నారు.



# జగన్ ప్రభుత్వం కంటే బీజేపీ సంక్షేమ పథకాలు ఎక్కువ..




**ఆదోనిటౌన్, ఫిబ్రవరి06, ప్రభాతవార్త ;** జగన్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు కంటే దేశంలో బీజేపీ ప్రభుత్వం ఎక్కువ సంక్షేమ పథకాలు చేపడుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం అసెంబ్లీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన ఆయన స్థానిక ద్వారకా ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ ప్రభుత్వంలో నవరత్నాలు అందజేసినట్లే అందించి తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఎక్కువగా సంక్షేమ పథకాలు ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులు క్షీణించి పోయాయన్నారు. అందులో భాగంగా ఉద్యోగులకు జీతాలు తదితర వాటిని సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. కర్నూలు జిల్లాకు బీజేపీ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేస్తోందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖపట్నం, నెల్లూరు, కర్నూలు ఈ మూడు ప్రాంతాల్లో బీజేపీ కైవశం చేసుకుంటుందన్నారు. బీజేపీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాఘవేంద్రను ఎంపిక చేసినట్లు, ప్రస్తుతం ఆదోని, ఆలూరులో ఇంటింటికి వెళ్లి బీజేపీ చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరించి బీజేపీకి ఓటు వేయాలని కోరడం జరిగిందన్నారు. మంగళవారం పత్తికొండ, ఎమ్మిగనూరు, 8, 9వ తేదీన నంద్యాలకు వెళ్తున్నట్లు తెలిపారు. పట్టణంలో జగనన్న కాలనీల్లో ఇల్లు కట్టుకోవడానికి బీజేపీ ప్రభుత్వం రూ.1.80 లక్షలు ఇస్తోందన్నారు. భూమి విషయంలో పట్టణంలో ఒక ఎకరా రూ.6 లక్షలు ఉండేదానిని రూ.30 లక్షలకు తీసుకున్నట్లు దోపిడీ చేశారని ఆరోపించారు.

# పార్టీ విజయానికి ప్రతిఒక్కరు సైనికుల్లా పనిచేద్దాం..!

- మంత్రి గుమ్మనూరు జయరాం



**ఆలూరు,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త** వైసిపి పార్టీ విజయానికి ప్రతిఒక్కరు సైనికుల్లా పనిచేద్దామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్‌హాల్ నందు చిప్పగిరి, ఆలూరు మండలాల్లో ఉన్న సచివాలయ కన్వినర్లు, గృహసారథులు,ప్రజాప్రతినిధులు,నాయకులతో నిర్వహించిన గృహసారథుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి గుమ్మనూరు జయరాం హాజరై మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంపై గృహసారథులు,సచివాలయ కన్వినర్లుకు దిశానిర్దేశం చేశారు. అలాగే గృహసారథులు పనిచేయాల్సిన విధానం వారికి అందించే ప్రయోజనాలు, వారు నిర్వర్తించాల్సిన భాద్యతలు వీడియోల రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్బంగా మంత్రి జయరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డి మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని.. జగన్‌ని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయాలన్నారు. వాలంటరీలు, గృహసారథులు,సచివాలయ కన్వినర్లు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గృహసారథులు ప్రతి ఇంటిని సందర్శించి వారికి సిఎం జగన్ పాలనలో జరిగిన మంచితో పాటు గత ప్రభుత్వ లోపాలు తెలిసేలా చేయాలన్నారు. ఇన్నాళ్లు ఓటు వేయాలని మాత్రమే ఆలోచించామని ఇకపై ఇతరుల చేత ఓట్లు వేయించే పని చేయాలని సూచించారు. గృహసారథులు,వాలంటరీలు ఎన్నికల రథసారథులని చెప్పారు. వారే ముందుండి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. చంద్రబాబును ప్రజలు నమ్మడం లేదని ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు. కానీ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత 98శాతం హామీలు నెరవేర్చారన్నారు. ఈసారి చంద్రబాబు కుప్పంలో కూడా గెలవరని చెప్పారు. 175సీట్లు గెలిచేందుకు ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ చేయాలని సూచించారు. లోకేష్ పాదయాత్ర ఎందుకు చేస్తున్నారో కనీసం ఆయనకైనా తెలుసా అని విమర్శించారు. పవన్‌కళ్యాణ్ మద్దతు కోసం ఎదురు చూస్తున్న చంద్రబాబు మనసులో పవన్ కళ్యాణ్ కూడా ఓడిపోవాలని కోరుకుంటారన్నారు. మూడున్నరేళ్లలో అందించిన సంక్షేమ పథకాలు,చేసిన అభివృద్దిని కాలర్ ఎగరవేసి చెప్పుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు,ఆలూరు ఎంపిపి రంగమ్మ, చిప్పగిరి,ఆలూరు మండలాల కన్వినర్లు గుమ్మనూరు నారాయణ, వీరేష్, మాజీ జడ్‌పిటిసి రామ్‌భీమ్‌నాయుడు, వైసిపి నాయకులు మల్లికార్జునరెడ్డి, చిప్పగిరి ఎంపిపి భర్త మారయ్య, మల్లి, శ్రీధర్, హనుమయ్య, గోవింద్ తదితరులున్నారు.

## టీడీపీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటాను-మాజీ కేంద్రమంత్రి కోట్ల



**గోనెగండ్ల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని టీడీపీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళల తాను అండగా ఉంటానని మాజీ కేంద్రమంత్రి,టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి,కోట్ల రాఘవేంద్రరెడ్డి అన్నారు.సోమవారం ఆయన మండల పరిధిలోని పిల్లిగుండ్ల, నెరుడుప్పల గ్రామాల్లో పర్యటించారు.పిల్లిగుండ్లలో మాజీ ఎంపీటీసీ,టీడీపీ సీనియర్ నాయకులు ఉల్లిగడ్డల రాముడు ఆనారోగ్యంతో బాదపడుతూ శస్త్రచికిత్స చేయించుకున్న ఆయనను పరామర్శించారు.తానుకు అండగా ఉంటాని ధైర్యాన్ని చెప్పారు.అలాగే నెరుడుప్పల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పక్షవాతంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ రామాంజినేయులు ఇంటికి వెళ్లి పరామర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన అస్థవ్యస్థంగా మారిందన్నారు.నియోజకవర్గంలో టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని తెలిపారు.గ్రామాల పరంగా పార్టీని యువతతో మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి,మాజీ సింగిల్ విడొ అధ్యక్షులు పరమేశ్వరరెడ్డి,ప్రభాకర్‌నాయుడు,మాజీ సర్పంచ్ రంగముని,యూనుష్,చెన్నల రాయుడు,దరగల మాబు,కౌలుట్లయ్యనాయుడు,అడ్వకేట్ వెంకటేశ్వర్లు,బాబునాయుడు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పట్ల..
# నిర్లక్ష్యం ఉండకూడదు

: నాణ్యమైన పరిష్కారాన్ని ఇవ్వాలి - జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు



**కర్నూలు, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం ఉండకూడదని, అర్జీలు రీ ఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారాన్ని ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రజల సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,మండలాల్లో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.అర్జీల స్వీకరణ అనంతరం కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం, ఇతర అంశాలపై జిల్లా అధికారులతో నేరుగాను, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా,మండల స్థాయి అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది స్పందన కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోవాలన్నారు. ఒక్క సమస్య కూడా రీ ఓపెన్ కాలేదని, ఇదే విధంగా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపి అర్జీలు రీ ఓపెన్ కాకుండా శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జగనన్నకు చెపుదాం కార్యక్రమం కింద 1902 కాల్ సెంటర్ ద్వారా ప్రజల సమస్యలు నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి వెళతాయని, వీటిని సిఎం కార్యాలయం పర్యవేక్షిస్తోందని కలెక్టర్ తెలిపారు..ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రైతు భరోసా కేంద్రాల్లో విధులు నిర్వహించేందుకు ఒక్కో కేంద్రానికి ఒక వలంటీర్ ను రైతు మిత్రగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చామని, ఈ ఉత్తర్వులు కచ్చితంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడివోలు, మండల వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

# మున్సిపాలిటీలో కరప్షన్ కింగ్‌లు

**తరువాయి...** అధికారులు కూడ పనులు చేసిన ప్రాంతాల్లో మొక్కుబడిగా తనిఖీలు చేస్తుండటంతో కాంట్రాక్టర్లు ఆడిందే ఆట..పాడిందే పాటగా తయారైయిందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

**– ప్రతి పనికి పర్సెంటీజీ ఇవ్వాల్సిందేనా..?**

పదికాలాలు నాణ్యత ఉండేలా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు మూణాళ్ల ముచ్చటగా తయారవుతున్నాయి. మునిసిపల్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో మునిసిపల్ కాంట్రాక్టర్లు సిండికేట్ గా మారి ఆడిందేఆట..పాడిందేపాటగా తయారైందని చెప్పవచ్చు. దీంతో కోట్ల రూపాయలు మురుగునీటిలో కొట్టుకుపోతున్నాయి. అభివృద్ధి పనుల్లో ఖచ్చితంగా నాణ్యత పాటించాలని సాక్షత్తు జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేస్తుంటే..కాంట్రాక్టర్లు మాత్రం వారి మాటలను బేఖాతర్ చేస్తూ నాణ్యత లేని అభివృద్ధి పనులు నిర్మించి లక్షలాధి రూపాయలు దోచేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఎమ్మిగనూరు పట్టణంలో జరుగుతున్న సిసి రహదారులు, మురుగునీటి కాల్వలు పనులు పైన పటారం..లోన లోటారం అన్నట్లు తయారైందని కాలనీ వాసులు వాపోతున్నారు. దోచుకున్నోళ్లకు దోచుకున్నంత అన్నచందంగా అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులను కొంతమంది కాంట్రాక్టర్లు మునిసిపల్ అధికారులతో కుమ్మకై దోచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా వీరికి కాలనీల కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జీలు, అధికారులు తోడైనట్లు సమాచారం. ఎవరికి రావాల్సిన మామూళ్లు వారికి అందుతుండటంతో కాంట్రాక్టర్లదే ఇష్టారాజ్యంగా తయారైందనే విమర్శలున్నాయి. ఏ కాంట్రాక్టర్లు అయినా పనులు చేసిన తరువాత ఉన్నతాధికారులకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత సంబంధిత పురపాలక స ంస్థ అధికారులు కాంట్రాక్టర్లు చేసిన పనిని క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించి, కొలతలు వేసుకొని, నాణ్యతా ప్రమాణాలు పరిశీలిస్తారు. అనంతరం మెజర్మెంట్ చేసుకుంటారు. కాంట్రాక్టర్లు అభివృద్ధి పనుల్లో బాగంగా దాదాపు లక్షల్లో చేసిన పనులను బట్టి అధికారులకు కొంత పర్సెంటీజీలు ముట్టచెబుతున్నట్లు సమాచారం.పురపాలక సంస్థలో పై స్థాయి అధికారి నుంచి కింది స్థాయి అధికారి వరకు పర్సెంటీజిల పరంపర కొనసాగుతున్నట్లు సమాచారం.

**– పేరుకు తగ్గట్టుగానే"రెవిన్యూ" విభాగం :**

పేరుకు తగ్గట్టుగానే పురపాలక సంస్థలో రెవిన్యూ విభాగం పనిచేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. రెవిన్యూ అధికారులే ఇక్కడ పెత్తనం చెలాయిస్తున్నట్లు సమాచారం. పురపాలక సంస్థకు ఆదాయాన్ని తెచ్చిపెట్టేది ఈ విభాగమే. ఇంటి పన్నులు, కుళాయి పన్నులు వంటి తదితర పన్నులు వసూళ్ల చేయడంలో ఆశించిన మేర లో లక్ష్యాలను సాధించలేదని చెప్పవచ్చు అంటున్నారు పట్టణ ప్రజలు. ఇటీవల బకాయిలపై కాస్త హడావుడి చేసినప్పటికి, ఆ తరువాత మౌనం దాల్చేసినట్లు పెండింగ్‌లో ఉన్న బకాయిలను చూస్తే అర్థం చేసుకొవచ్చు అంటున్నారు పట్టణ ప్రజలు. పట్టణంలో ఎన్నో మొండి బకాయిలు ఉన్నా..కానీ వసూలు చేసే నాథుడే లేడని పురపాలక సిబ్బంది చర్చించుకుంటున్నారు. రెవిన్యూ విభాగం ఇంటి పన్ను వసూలు నుంచి ఇంటి యాజమాని పేరు మార్పు, నూతన ఇళ్లుకు పన్నులు వేయడం వంటి పనుల్లో కాసులు పిండుకుంటుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# స్పందనతోనే న్యాయం చేస్తాం : జిల్లా ఎస్పీ

**: స్పందన కార్యక్రమానికి 101 ఫిర్యాదులు..**



**కర్నూలు క్రైమ్,ఫిబ్రవరి,06,ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్పందన కార్యక్రమానికి సోమవారం మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని మా షాపుకు అడ్డంగా రేకులు రాడ్ల పాతిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మాధవరం గ్రామానికి చెందిన ఈడిగ సుజాత ఫిర్యాదు చేశారు.భర్త హింసిస్తున్నాడని ఆమడగుంట్లకు చెందిన నాగేశ్వరమ్మ ఫిర్యాదు చేశారు.మోసపూరితంగా ప్లాట్ ను తపుడు రిజిస్ట్రేషన్ చేసి మాపై దాడి చేసే ప్రయత్నం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కర్నూలు స్వామి రెడ్డి నగర్ కు చెందిన లత ఫిర్యాదు చేశారు.పెద్దల సమక్షంలో ఖాళీగా ఉన్న స్థలం ను రస్తాకి వదలడం జరిగింది.అయితే ఒక వ్యక్తి ఆరస్తాకి అడ్డుగా రాళ్లు వేయించి ఇబ్బందులకు గురి న్యాయం చేయాలని కర్నూలు మండలం ఈ తాండ్రాపాడు గ్రామ వాసులైన బాధితులు 6 మంది ఫిర్యాదు చేశారు.ఎండోమెంట్ డిపార్ట్మెంట్ నందు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఒక వ్యక్తి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకొని మోసం చేశాడని కర్నూలు బాలజీ నగర్ కు చెందిన అయ్యన్న ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి ప్రసాద్ డిఎస్పీ వెంకటాద్రి నాగభూషణం లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎఆర్‌టి సెంటర్‌లో హెప్‌టైటిస్ బి వైరస్, వ్యాక్సిస్ టీకాలు ప్రారంభం

**కర్నూలు క్రైమ్,ఫిబ్రవరి,06,ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు ఎఆర్‌టి సెంటర్‌లో హెప్‌టైటిస్ బి వైరస్,వ్యాక్సిస్ టీకాలు ప్రారంభించినట్లు అడిషనల్ డీఎంఈ సూపరిటెండెంట్ నరేంద్రనాథ్ రెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ హెచ్.ఐవి/హైరిస్క్ గ్రూపుల వారికి ఉచితంగా హెపటైటిస్ బి వాక్సిస్,బి వైరస్ టీకాను ఎఆర్‌టీ కేంద్రాల్లో సోమవారం నుండి ఉచితంగా అందించడం మొదలవుతుందని తెలిపారు.హెచ్.ఐవి/హైరిస్క్ గ్రూపుల వారికి హెచ్ ఐవిహెపటైటిస్ బి సోకే అవకాశం ఎక్కువ అని హెపటైటీస్ బి టీకాలు తీసుకోవడం ద్వారా వ్యాధి బారిన పడకుండా రక్షణ పొందవచ్చని తెలిపారు.ఆసుపత్రి ఎఆర్‌టి ప్లస్ సెంటర్ నందు హెపటైటిస్ బి వ్యాక్సిస్ గురించి గోడ ప్రతికలను అవిష్కరణ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పేషెంట్ల అవగాహన కొరకు పోస్టర్లు విడుద చేసినట్లు తెలిపారు.హెపటైటీస్ బి ఒక కాలేయ సంబంధిత వ్యాధి అని హెపటైటీస్ బి సోకిన వ్యక్తి యొక్క రక్తం వీర్యం మరియు ఇతర శరీర ద్రవాల ద్వారా ఇతరులకు సోకుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ టెప్రసీ మరియు జిల్లా టిబి ఆఫీసర్ డా.భాస్కర్ జిల్లా ఇమ్మినై జేషన్ అధికారి డా.ప్రవీణ్ కుమార్ హాస్పిల్ అడ్మినిస్ట్రేటర్ డా.శివబాల నగాంజన్ షేర్ ఇండియా ప్రాజెక్టు ఆఫీసర్ రాజా కుమార్ ఏఆర్ టీ మెడికల్ ఆఫీసర్లు శ్రీహరి ఎఆర్‌టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదివిన బడిపై మమకారం..!

**తుగ్గలి,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** ఏ దేశమేగినా ఎందుకాలిడినా..ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైనా..పొగడరా నీ తల్లి భూమి భారతిని..అన్న మాటలను నిజం చేసేందుకు పూర్వ విద్యార్థులు సన్నద్ధమయ్యారు. మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 50ఏళ్ల క్రితం తాము చదువుకున్న ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు,స్టూడెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పెండేకల్ కారం భాస్కర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శివశంకర్‌రెడ్డి,సెక్రటరీ రాంకొండ సుధాకర్‌రెడ్డి,శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ వెంకటేష్‌ల సహకారంతో ఈ నెల 11న శనివారం గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వివిధ రంగాల్లో స్థిరపడిన నాటి విద్యార్థులు తమ జ్ఞాపికలను నెమరు వేసుకునేందుకు పెండేకల్ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికైనది. ఈ గోల్డెన్ జూబ్లీ కార్యక్రమానికి పూర్వ విద్యార్థి హైకోర్టు జడ్జి జస్టిస్ గంగారావు ముఖ్యఅతిథులుగా పాల్గొంటున్నారని వారు తెలిపారు. శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గోల్డెన్ జూబ్లీ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని వారు తెలిపారు. మా మిత్రులు 50ఏళ్ల అనంతరం ఒకే వేదికపై కలిసేందుకు ఏర్పాట్లు చేసిన ఆత్మీయ సమ్మేళనం భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు.ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మైకేల్ బాబు,విద్యాకమిటీ చైర్మన్ నాగరాజు,పూర్వ విద్యార్థులు సురేష్,గుప్తా,గంగన్నలతో పాటు మరింతమంది పాల్గొన్నారు.

# లీకేసిఅవుతున్న పైప్‌లైన్ మరమ్మత్తులకుశ్రీకారం

**పగిడ్యాల, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల ఓవర్‌హెడ్‌ట్యాంకు వద్ద పైపులైన్‌లీకేసికావుంది. దీంతో నీటిసరఫరాకు అంతరాయం ఏర్పడటంతో సోమవారం పైప్‌లైన్‌లీకేసి మరమ్మతులు చేపట్టారు. దీంతో నీటిసరఫరాకు అంతరాయం లేకుండా కావడంతో కాలనీవాసులు ఊపిరిపీల్చుకున్నారు.

# సావిత్రిబాయిపూల్ అవార్డు గ్రహీతలకు అభినందనలు

**పగిడ్యాల, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :** పగిడ్యాల జెడ్పిపాఠశాలలో పనిచేస్తున్న అనురాధ (లెక్కలు) చంద్రావతి (సైన్స్)టీచర్లు సావిత్రి బాయిపూలే ఉత్తమ టీచర్స్అవార్డులను డీజీఇ దేవానందరెడ్డి, అర్‌జెడీ ప్రతాపరెడ్డి డీఈఓ డాక్టర్ రంగారెడ్డిలు అదివారం కర్నూలు జిల్లాపరిషత్ హాల్‌లో మెమెంటోలతోపాటు సర్టిపికేట్స్‌తో దుశ్శాలువాలతో సన్మానించడం జరిగిందనీ హెచ్ఎం మదుసూధనరావు తెలిపారు. సోమవారం సావిత్రిబాయి పూలే ఉత్తమ టీచర్సుగా అవార్డు పొందిన అనురాథ, చంద్రావతి టీచర్లను పాఠశాల హెచ్ఎం మదుసూధనరావు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

# గుంతకందాలలో రైతు భరోసా కేంద్రం ప్రారంభం

**వెలుగోడు,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుంతకందాల గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు సిబ్బంది రైతులకు అందు బాటులో ఉండి సేవలు అంధించాలని, పథకాలు, పంటల నమోదు, ఈకేవైసి వంటి వాటివలన జరిగే లాభాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, యం.పి.పి. లాలం రమేష్, గ్రామ సర్పంచ్ అచ్చమ్మ, ఎం.పి.టి.సి.లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైనిక నిధి సేకరణలో రాష్ట్రంలో జిల్లాకు రెండవ స్థానం

**–గవర్నర్ ప్రశంస పత్రం**

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** మాజీ సైనికులు వారి కుటుంబాల సహాయార్థం కోసం సాయుధ దళాల పతాక దినోత్ స్వ సందర్ బ్ంగా గత సంవత్ స్రం రూ.7,36,450లు సైనిక నిధి విరాళాలను సేకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో నంద్యాల జిల్లా రెండవస్థానం నిలిపినందుకు నంద్యాల జిల్లా కలెక్టరుకు, జిల్లా సంక్షేమ అధికారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ప్రశంసపత్రాలు ఇచ్చారు. ఈప్రశంస పత్రాలను జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్‌కు జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి.రాచయ్య సోమవారం కలెక్టరేట్‌లో అందజేశారు. గత ఎనిమిది సంవత్ స్రాల నుంచి మన ఉమ్మడి కర్నూలు జిల్లా మొదటి మూడుస్థానాల్లో నిలుస్తున్నందుకు జిల్లా కలెక్టరుకు ప్రత్ే యక అభినందనలు తెలిపారు. ఈఏడాది కూడ జిల్లాను అత్యున్నతస్థాయికి చేర్చేందుకు ప్రతిఒక్కరం కృషిచేయాల్సి న అవసరం ఉందని తెలిపారు.

# చిట్యాలలో పాల పండ్ల ఎద్దుల పందెం పోటీలు

**క్రిష్ణగిరి,ఫిబ్రవరి6,ప్రభాతవార్త :** మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో తాతలాలుస్వామి ఉరుసు ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పాలపండ్ల ఎద్దుల పందెం పోటీల్లో తుగ్గలి మండలం పెండెకల్లు గ్రామంనకు చెందిన నాగభూషణం ఎద్దులు 4750అడుగులు లాగి మొదటిస్థానంలో నిలిచాయి.ప్యాపిలి మండలం డి.రంగాపురం గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి ఎద్దులు 4718 అడుగులు లా గి రెండవస్థానంలో నిలిచాయి.పాములపాడు మండలం, తుమ్మలూర్ గ్రామానికి చెందిన టి.పల్లవికి చెందిన ఎద్దులు 4500 అడుగులు లాగి మూడవస్థానంలో నిలిచాయి. కోడుమూరు మండలం,వర్కూర్ గ్రామంనకు చెందిన మద్దయ్య ఎద్దులు 4499 అడుగులు లాగి నాలుగవస్థానంలో నిలిచాయి.వీరికి గ్రామపెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు,పోలీసులు అదికారులు కలిసి గెలుపొందిన రైతులకు రూ40వేలు,30వేలు,20వేలు,10వేల రూపాయల ప్రైజు మనీ ని అందజేశారు.ఈ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా యస్.ఐ చంద్రశేఖర్‌రెడ్డి పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నాణ్యమైన భోజనం అందించండి -ఎంపిడిఓ

**నందవరం, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపిడిఓ కృష్ణమూర్తి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగులదినె న్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ మధ్యాహ్ నభోజన నిర్వహణ గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనాన్ని, స్టాక్ రూమ్‌ను, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. మెను సక్రమంగా అమలుచేయాలని, నాణ్యమైన భోజనాన్ని అందించాలని కార్మికులకు సూచించారు. మెను అమలుపై వివరాలను జగనన్న గోరుముద్ద యాప్‌లో హెచ్ఎంలు అప్లోడ్ చేస్త్ే ఆ వివరాలు సిఎం డ్యాష్‌బోర్డులో కనిపిస్తాయన్నారు. వాటి అధారంగానే పథకం అమలును ఉన్నతాధికారులు సమీక్షిస్తారని పాఠశాల యాజమాన్యానికి తెలియపరిచారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫిష్ ఆంధ్ర మినీ ఔట్లెట్స్ నిర్వాహకులకు సహకారం

**: ఉచితంగా పిఓఎస్ డిజిటల్ మిషన్లు అందించిన జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు**

**కర్నూలు, ఫిబ్రవరి, 06, ప్రభాతవార్త :** ఫిష్ ఆంధ్ర మినీ ఔట్లెట్స్ నిర్వాహకులకు ఉచితంగా డిజిటల్ లావాదేవీల పేటీఎం పిఓఎస్ మిషన్లు అందజేసి వారి వ్యాపార అభివృద్ధికి ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పేర్కొన్నారు. సోమవారం స్పందన కార్యక్రమం అనంతరం ఫిష్ ఆంధ్ర మినీ ఔట్లెట్స్ కు పేటీఎం పిఓఎస్ డిజిటల్ మిషన్లు జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు చేతుల మీదుగా నిర్వాహకులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న సాంకేతిక రోజుల్లో ప్రజలు చాలా వరకు నగదు రహిత లావాదేవీలు ఎక్కువ శాతం చేస్తున్నారని, అందులో ఫోన్ పే, గూగుల్ పే తదితర యుపిఐ లావాదేవీల ద్వారా చెల్లింపులు చేస్తున్నారన్నారు. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న ఫిష్ ఆంధ్ర మినీ ఔట్లెట్స్ వారిని ప్రోత్సహించడానికి గాను ఇరవై వేల రూపాయలు విలువ చేసే పేటీఎం పిఓఎస్ డిజిటల్ మిషన్లు మత్స్య శాఖ వారి సహకారంతో నిర్వాహకులకు ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. ఈ డిజిటల్ లావాదేవీల యంత్రాలను ఉపయోగించుకొని ఇంకా వారి వ్యాపారాలను అభివృద్ధి చేసుకొని ఇంకా మంచి లాభాలు పొందాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు ఆకాంక్షించారు.అనంతరం ఐదుగురు (సునంద, అరుణ్ కుమార్, పరుశ రాముడు, మల్లకల్లు, మహేశ్వరి) ఫిష్ ఆంధ్ర మినీ ఔట్లెట్స్ నిర్వాహకులకు పేటీఎం పిఓఎస్ సాంకేతిక మిషన్లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్యామల, సిపిఓ అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన కౌలుట్ల చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**దేవనకొండ,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో వెలసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారికి చక్రస్నానం, వసంతోత్సవం,పారవేట వంటి కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిసినట్లు ఆలయ చైర్మన్ హనుమంతరెడ్డి, ఈఓ చంద్రశేకర్‌రెడ్డిలు తెలిపారు. స్వామి వారి వసంతోత్సవం వైభవంగా జరిగింది. స్వామి వారికి వేద పురోహితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో మొదటి విజేతగా ప్యాపిలి జట్టు,రెండో విజేత గోనెగండ్ల జట్టు, మూడో విజేత అయికొండ జట్టు,నాల్గో విజేత ప్యాపిలి హంటర్స్‌లు నిలిచాయి. మొదటి బహుమతి రూ.30వేలు,రెండో బహుమతి రూ.20వేలు, మూడో బహుమతి రూ.10వేలు,నాల్గో బహుమతి రూ.5వేలు దాతలు దేవనకొండ సింగిల్‌విండో చైర్మన్ ఎం లక్ష్మీదేవమ్మ,తువ్వదొడ్డి ప్రేమనాథ్‌రెడ్డి, చల్లా బాలమురళి,చల్ల త్యాగ రాజుశర్మ, వల్లంకొండ సురేష్,చెల్లెలచెలిమిల నారాయణ,సర్పంచ్ చిన్న రామప్ప,చల్ల కిషోర్ శర్మలు అందచేశారు. అలాగే వైసిపి మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జున కబడ్డీ ఆటకు మ్యాట్‌ను సమకూర్చారు. ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు,ఆలయ చైర్మన్ హనుమంతరెడ్డి,కోటకొండ సీతారామరెడ్డిలు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై అధికారులకు వినతి

**హోలహర్వి,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో ఈ నెల 24న శ్రీ గాదిలింగేశ్వర స్వామి రథోత్సవం జరుగుతుందని కావున గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ కన్వినర్ యల్లప్ప,గ్రామ పెద్దలు సోమవారం తహశీల్దార్ మల్లికార్జున,ఎంపిడిఓ ఆంటోనిలకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ కన్వినర్ యల్లప్ప,గ్రామపెద్దలు మాట్లాడుతూ గాదిలింగేశ్వర స్వామి రథోత్సవానికి వేలాది సంఖ్యలో కర్ణాటక,ఆంధ్ర,మహా రాష్ట్ర నుండి భక్తులు తరలివస్తారన్నారు. గ్రామంలో ముఖ్యంగా నీటి సమస్య, రోడ్లు,డ్రైనేజీలు,హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. హోలహర్వి నుండి గూళ్యం గ్రామం రోడ్డు మరమత్తులు చేపట్టాలన్నారు. అలాగే రోడ్డు పక్కన ఉన్న కంపచెట్లను తొలగించి ఇరువైపులా విస్తారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి,చిన్న మారెప్ప,కాదర్,లింగప్ప తదితరులు పాల్గొనా న్నరు.

# నాడు-నేడు నిధులు సక్రమంగా ఖర్చు పెట్టాలి

**ఆదోని రూరల్,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** నాడు-నేడు పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల,కళాశాలలకు నిధులు కేటాయించారని అయితే వాటికి సక్రమంగా నిధులు ఖర్చు పెట్టాలని డిఎస్ఎఫ్(డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్)జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, కన్వినర్ ఉదయ్,డివిజన్ కార్యదర్శి ప్రదీప్,అధ్యక్షులు సురేష్‌లు డిమాండ్ చేశారు. సోమవారం డిఎస్ఎఫ్ ఆద్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇంచార్జ్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్‌లో నాడు-నేడు పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తుందని అయితే స్థానికంగా ఉన్నటువంటి ఇంజనీర్స్,హెచ్ఎం, ప్రిన్సిపల్‌లు విద్యార్థులకు గదులను నాణ్యత లేకుండ పనులు చేయిస్తున్నారన్నారు. గదుల పట్ల,కాంపౌండ్ వాల్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నిధులను సక్రమంగా ఖర్చు పెట్టకుండ పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.డిఎస్ఎఫ్ డివిజన్ నాయకులు వంశీ,హరి,మౌనీష్, కిరణ్,హనుమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ సభలను జయప్రదం చేయండి

**ఆలూరు,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి మోహన్‌నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 15,16వ తేదీల్లో ఎస్‌టియు కార్యాలయంలో నిర్మాణ మహాసభలను నిర్వహిస్తున్నామని ఈ మహాసభల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై పోరాటాలకు విద్యార్థులను సిద్ధం చేయడానికి జిల్లా నిర్మాణ మహాసభలు ఉపయోగపడతాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నూతన జాతీయ విద్యావిధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎయిడెడ్ పాఠశాలలు ప్రైవేటు పరం చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. పూటకొక మాట మాట్లాడుతున్న జగన్ ప్రభుత్వం విద్యార్థుల పథకాలను ఎత్తివేస్తే భవిష్యత్తులో మీ ప్రభుత్వం కొట్టుకుపోయే పరిస్థితి ఉందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా నిర్మాణ మహాసభలకు జిల్లావ్యాప్తంగా ఉన్న 25మండలాల నుంచి విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు దుర్గానాయక్, మహేంద్ర,శీను,ఉమేష్,దివాకర్,విశ్వనాథ్,మోహన్,మల్లీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్-14జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని

**హోలహర్వి,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** హోలహర్విలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కీర్తన అనే విద్యార్థిని అండర్-14 జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం వెంకట్రాముడు,పిటి విష్ణువర్థన్‌రెడ్డిలు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల జనవరి 28,29,30వ తేదీల్లో నంద్యాలలో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు అండర్-14పోటీల్లో జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు విద్యార్థిని ఎంపికైందన్నారు. విద్యార్థిని జాతీయ స్థాయికి ఎంపిక కావడంతో తమకెంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి కూడా చదువుతో పాటు ఆటల పోటీల్లో పాల్గొని మంచి విజయాలు సాధించాలని అప్పుడే ఉపాధ్యాయులు, పాఠశాలలకు మంచి పేరుప్రతిష్టలు వస్తాయన్నారు. ప్రతి విద్యార్థి కూడా ఆటల పోటీల్లో ముందుండాలన్నారు. అనంతరం విద్యార్థిని కీర్తనను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు పెంచాలి

**హొళగుంద,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.1లక్ష80వేల నుండి రూ.5లక్షలకు పెంచాలని సిపిఐ మండల కార్యదర్శి కాళప్పాచారి,మండల సహాయ కార్యదర్శులు పెద్దహ్యాట మారెప్ప,రంగన్నలు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహశీల్దార్ హుస్సేన్‌సాబ్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్మిస్తున్న జగనన్న ఇళ్లకు రూ.5లక్షలు పెంచాలని,టిడ్కో లబ్దిదారులకు వెంటనే ఇల్లు అందచేయాలని జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ పోరాబాట కార్యక్రమంలో భాగంగా నెలరోజులుగా గ్రామ గ్రామాన ఆయా వార్డులలో తిరిగి సంతకాలు సేకరించామని తెలిపారు. జగనన్న కాలనీకి వెళ్లినా పదిశాతం ఇల్లు కూడా పూర్తి కాలేదని దానికి కారణం లబ్దిదారులకు ప్రభుత్వం ఇస్తున్న రూ.1లక్ష80వేలు ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. ప్రస్తుతం సిమెంటు,ఇసుక,ఇనుము,నిర్మాణ సామాగ్రి, కూలీరేట్లు విపరీతంగా పెరిగాయని ఈ నేపథ్యంలో రూ.5లక్షలు ఇస్తేనే ఇళ్ల నిర్మాణం పూర్తవుతుందన్నారు. మరోపక్క దక్షిణాది రాష్ట్రాల్లో ప్రతి ఇంటికి రూ.4లక్షలకుపైగా ఇస్తున్నారని ఇక్కడ మాత్రం తక్కువ ఇవ్వడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మొండి వైఖరి విడనాడి రూ.5లక్షలు పెంచాలని లేనిపక్షంలో ఈ నెల 22న చలో విజయవాడ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్ యుదు శ్రీరంగ,మండల కార్యదర్శి సతీష్‌కుమార్,రైతు సంఘం నాయకుడు మౌలాసాబ్,సిపిఐ సహాయ కార్యదర్శి సలాంసాబ్,సిపిఐ నాయకులు సిద్ధబశగౌడ్,బెనకల్ సిద్దప్ప,నూర్‌భాషా,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుండీ లెక్కింపు..

**దేవనకొండ,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో వెలసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి హుండీ లెక్కింపు సోమవారం దేవాదాయ శాఖ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ చైర్మన్ హనుమంతరెడ్డి,టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆద్వర య్ంలో లెక్కించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా రూ.2,67,677లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. గతంలోకొద్ది ఈసారి హుండీ ఆదాయం రూ.15వేలు పెరిగిందన్నారు. టికెట్ల రూపంలో రూ.53,485,తల వెంట్రుకలు రూ.3లక్షల60వేలు,టెంకాయలు రూ.1లక్ష60వేలు,డొనేషన్లు రూ.1లక్ష10వేలు వివిధ రూపాల్లో ఆదాయం వచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కెమెరా చరవాణిలు లేవు హాజరు ఎలా..?

**మద్దికెర,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** విధి నిర్వహణలో ఎన్నో ఆటుపోట్లు ఉన్నా ఉద్యోగస్తులకు హాజరు విషయంలో మాత్రం అసలుకు తగ్గేదేలే అంటుంది ఈ జగనన్న ప్రభుత్వం. మొదట్లో బయోమెట్రిక్ విధానాన్ని అమలుపరిచి ఉద్యోగస్తుల హాజరు తీసుకుంటున్న ఈ ప్రభుత్వం అలా కాదు మీ యొక్క మొహం మాకు కనిపించాలని కింద స్థాయి నుండిపై స్థాయి అధికారులకు హాజరు పెట్టడం జరిగింది. సమయపాలన పాటించడంలేదు ఉన్న లొకేషన్ లోనే బార్డర్ దగ్గర బయోమెట్రిక్ వేసి వెనుతిరిగిన ఉద్యోగస్తులు ఎందరో ఉన్నారని గ్రహించి ఈ ప్రభుత్వం ముఖ హాజరు తీసుకొచ్చింది. అయితే మద్దికెర మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వీఆర్ఏలు (తలార్లు) విధులు నిర వ్హిస్తున్న వారికి కొందరికి చరవాణిలు ఉన్నాయి. అవి కూడా కీ ప్యాడ్ చరవాణిలు ఉండడంతో మేము ఎలా హాజరు వేసేది మాకు మినహాయింపు ఇవ్వాలని స్పందనలో తహశీల్దార్ నాగరాజుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో వీఆర్ఏలు సుంకన్న,దామోదర్, ఈరన్న,లక్ష్మన్న, అనీఫ్,సురేంద్ర,కోదండ, విజయలక్ష్మి, మస్తాన్‌లు ఉన్నారు.

# డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలి

**ఆలూరు,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** ఆలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పోతురాజులు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ధర్నాకు స్పందించి తహశీల్దార్,ఎంఈఓలు డిగ్రీ కళాశాలను సందర్శించి తొలగించిన స్వాతంత్ర్య సమరయోధుల భగత్‌సింగ్,మహాత్మ గాంధీ,రాజ్యాంగాన్ని రచించి అందించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్,సర్వేపల్లి రాధాకృష్ణన్,స్వామి వివేకానంద,నెహ్రూల చిత్రపటాలను పరిశీలించి ఆ చిత్రపటాలను తహశీల్దార్,ఎంఈఓ స్వయంగా వారే తొలగించిన చోటనే తిరిగి చిత్రపటాలను పెట్టడం జరిగింది. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను తొలగించిన విషయంపై,గణతంత్ర దినోత్సవం రోజు హాజరు కాని విషయమై వివరణ కోరగా ప్రిన్సిపల్ బదులిస్తూ నేను చేసినదే సరైనది అంటూ నువ్వు ఏమి చేసుకుంటావో చేసుకో అని మండల తహశీల్దార్,ఎంఈఓలకు తెలిపారు. తహశీల్దార్,ఎంఈఓలు కళాశాలకు వస్తే కనీస గౌరవం కూడా ఇవ్వకుండ వారి పట్ల నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం జరిగిందని ఈ రకంగా ఒక సైకో ప్రవర్తనతో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌పై కఠిన చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని వారు ఉన్నతాధికారులను కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు గోవర్థన్,డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ కార్మీకులకు జీతాలు చెల్లించండి

**కొత్తపల్లి,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** గ్రామాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు స్వచ్ఛభారత్ కార్మీకులుగా పనిచేస్తున్న వారికి ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం యం.పి.డి.ఓ. మేరీ,ఈఓఆర్డీ శ్రీనువాసునాయుడుకి కార్మీకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మీక సంఘం నాయకులు ఎన్.స్వాములు,హనుమంతు మాట్లాడుతు కార్మీకులకు ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వక పోవడం వలన వారి కుటుంబాల పరిస్థితి ధుర్భరంగా మారిందని, ప్రభుత్వం ఇచ్చిన జీఓ నెం.680లో గ్రీన్ అంబాసిడర్లకు నెలకు రూ.10వేలు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు అయిన జీఓను అమలు చేయలేదని, గ్రామీణ ప్రాంతాల్లో చెత్తను ఊడ్చుడానికి కావలసిన సామాగ్రిని కూడ ఇవ్వలేదని వారు విమర్శించారు.కావున ప్రభుత్వం ఇప్పటికైన స్పంధింధి జీవో 680ని అమలు చేసి పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మకులు రాజారావు, వెంకటరమణ, సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలపై నిర్లక్ష్యం చేయెుద్దు..



**ఆదోని రూరల్,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** స్పందనలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటికప్పుడు స్పందన అర్జీలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి గోవింద్‌సింగ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ వారంలోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్‌లోని అధికారులందరు స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రజల అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏలోకి రాకూడదన్నారు. స్పందన అర్జీలకు సంబంధించి ఎక్కువగా రెవెన్యూ సమస్యలున్నాయని రెవెన్యూ అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగ నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలని సూచించారు. గ్రామస్థాయిలోనే స్పందన కార్యక్రమం ప్రతిరోజు మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరుగుతుందన్నారు. మొబైల్ మేజిస్ట్రేట్ సద్వినియోగం చేసుకుని సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కారం చేసుకోవాలన్నారు. అనంతరం భాదితుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య,డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి,వ్యవసాయ శాఖ ఏడిఏ గిరీష్ కుమార్,డిప్యూటీ తహశీల్దార్ రమాదేవి,ఎస్‌డబ్ల్యుఓ సుధాకర్,మున్సిపల్ మేనేజర్ విజయభాస్కర్ కుమార్‌రెడ్డి,సీనియర్ సహాయకులు రామయ్య తదితరులున్నారు.

# వేసిన ప్రతి పంటకు ఈకెవైసి తప్పనిసరి

**చిప్పగిరి,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** రైతులు తమ పొలాల్లో వేసుకున్న ప్రతి పంటకు కూడా ఈక్రాప్ నమోదు చేసుకుని ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ఆనంద్ రైతులకు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని రామదుర్గం,నగరడోన,నేమకల్లు గ్రామాల్లో పప్పుశనగ పంటలు వేసుకున్న రైతులతో ఈకెవైసి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు సొంత గ్రామాల్లోనే రైతుభరోసా కేంద్రాలు స్థాపించి రైతులకు ఎటువంటి సమస్య వచ్చినా అక్కడే పరిష్కరించుకునేందుకు వీలు కల్పించిందన్నారు. ప్రతి రైతు కూడా ఆలసత్వం వహించకుండ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వేసుకున్న పంటలను ఈకెవైసి చేయించుకోవాలని తెలిపారు. దీంతో ప్రభుత్వం అందించే అనేక ప్రయోజనాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్స్ ప్రతాప్‌నాయుడు,రాకేష్,జ్యోతిర్మయి,సునీతలు పాల్గొన్నారు.

# రైతులు వేసిన పంటనమోదును నిష్పక్షపాతంగా చేయాలి

**పగిడ్యాల, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :** రైతులు సాగుచేసిన పంటనమోదును రెవెన్యూ, వ్యవసాయ అసిస్టెంట్‌లు నిష్పక్షపాతంగా చేయాలనీ నందికొట్కూరు వ్యవసాయ సహాయ సంచాలకులు విజయశేఖర్ సూచించారు. పగిడ్యాల మండల పొలిమేరలో సోమవారం 1432 పసలి సంవత్సరం 2023 నాటి రభీసీజన్‌కు సంబంధించి రైతులు సాగుచేసిన పంటనమోదును ఎడీఏ తనిఖీ చేశారు. 43మంది రైతులు సాగుచేసిన పంటనమోదు వివరాలను తనిఖీచేశారు. లాగిన్‌లో సూపర్ చెక్ తనిఖీ చేశారు. మ్యాన్‌వల్‌లో 10యేళ్లక్రితం పరిస్థితి ఇప్పుడు లేదన్నారు.నిష్పక్షపాతంగా అన్‌లైన్‌లో పంటనమోదు చేయాలనీ ఎడిఏ విజయశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేర్ వెంకటకుష్మంత్, విఅర్ఓ నాగన్న, వ్యవసాయ అసిస్టెంట్‌లు సేక్ అబ్దుల్‌మున్న, వెంకటేశ్వర్లు విఅర్ఏలు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

**దేవనకొండ,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** ఈ నెల 11వ తేదీన మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో వెలసిన హజరత్ దివాన్ మస్తాన్‌వలి స్వామి ఉరుసు సందర్భంగా అంతర్ రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు,గ్రామస్తులు,నిర్వాహకులు సోమవారం ప్రభాతవార్తకు తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 10వతేదీ లోపు ఎంట్రీఫీజు రూ.500లు చెల్లించి టీం పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.50వేలు ముల్లా మస్తాన్ కుమారుడు ముల్లా ఖాదర్ భాషా,రెండో బహుమతి రూ.40వేలు కాగా రూ.30వేలు గ్రామ సర్పంచ్ పి శేఖమ్మ,రూ.10వేలు గుడారపు బసవరాజు కుమారుడు జి తిక్కయ్య,మూడో బహుమతి రూ.30వేలను బందే నవాజ్ కుమారుడు పెద్ద మస్తాన్,బోయ హనుమంతు కుమారుడు రమేష్,పి తిక్కన్న కుమారుడు పి బడే సాహెబ్,నాల్గో బహుమతి రూ.20వేలు జనాబ్ హాజీమ్ సాహెబ్ కుమారుడు పత్తికొండ మస్తాన్,ఐదో బహుమతి రూ.10వేలు వైస్ సర్పంచ్ మాదన్నలు అందచేస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9705186461, 9014499814ను సంప్రదించాలన్నారు.

## బాధితా కుటుంబాలకు చెక్కుల అందజేత



**ఆదోని లీగల్, ఫిబ్రవరి06, ప్రభాతవార్త ;** జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, ఆదోని జనసేన పార్టీ ఇన్‌చార్జి మల్లప్ప ఆధ్వర్యంలో సోమవారం బాధితా కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. గతేడాది నవంబర్ నెలలో ప్రమాదంలో మృతిచెందిన నామాల పరశు రామ్ కుటుంబానికి రూ.5 లక్షలు చెక్కు, ప్రమాదంలో గాయ పడిన కురువ పెద్దరాజు కుటుంబానికి రూ.16,500 చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఆధ్వర్యంలో బాధితా కుటుంబాలకు చెక్కులను అందజేశా మన్నారు. బాధితా కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.

## ఉద్యోగం రాలేదన్న బెంగతో నిరుద్యోగి ఆత్మహత్య



మృతదేహానిన పరిశీలిస్తున్న పోలీసులు

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి06, ప్రభాతవార్త ;** ఎమ్మిగనూరు పట్టణం సూగూరు రోడ్డులోని ఎస్సీ కాలనీలో నివాసముం టున్న ప్రసాద్(20) ఉద్యోగం రాలేదన్న బెంగతో సోమవారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని రైల్వే ఎస్ఐ రామస్వామి తెలిపారు. మృతుడు ప్రసాద్ ఆదోని పట్టణంలో మూడేళ్ల క్రితమే ఎంబీఏ పూర్తి చేశాడు. అయితే ఉద్యోగం కోసం ప్రయత్నాలు సాగించాడు. అయినప్పటికీ ఎక్కడా ఉద్యోగం రాకపోవడంతో మనస్థానం చెంది ఆదోని-నగరూరు రైల్వేస్టేషన్‌ల మధ్య 493/8-10 కిలోమీటర్ వద్ద ప్రసాద్ ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు చెప్పారు. మృతుడి తండ్రి గుంటెప్పకు ముగ్గురు కుమారులు కాగా, ప్రసాద్ పెద్దకుమా రుడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని రైల్వే ఎస్ఐ తెలిపారు.

## శ్రీమఠానికి రూ.3 లక్షలు విరాళం

**మంత్రాలయం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి భక్తులు రూ.3 లక్షలు విరాళంగా ఇచ్చినట్లుమేనేజర్ ఎస్‌కె శ్రీనివాస రావు సోమవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు బెంగళూరు పట్టణానికి చెందిన ఎస్ ఆర్ వాసుదేవరావు గో సంరక్షణ సేవకు రూ.లక్ష అదేవిధంగా బెంగళూరు పట్టణానికి చెందిన నాగరాజురావు అనే భక్తుడు అన్నదానానికి రూ.2 లక్షలు విరాళంగా సమర్పించినట్లు చెప్పారు. వీరి ఇద్దరిని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు శ్రీ రాఘవేంద్ర స్వామి మొమెంటో, పరిమళ ప్రసాదం, ఫల, పుష్ప, మంత్రా క్షితలతో ఆశీర్వదించారు.

## వైసీపీలోకి కొనసాగుతున్న వలసలు



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలం నుండి వైసీపీ లోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. గత వారం రోజులుగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున వైసీపీలోకి చేరుతున్నారు. తాజాగా సోమవారం మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో సుమారు 100మంది టిడిపి కార్యకర్తలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు డా.దస్తగిరి ఆధ్వర్యంలో వీరు పార్టీలోకి చేరారు. ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరుతుండడంతో ప్రతి ఒక్కరూ వైసీపీ వైపు చూస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యంత్రిని చేయాలన్న కసి ప్రజల్లో కనిపిస్తోందని కాటసాని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, కనకాద్రిపల్లె చంద్రశేఖరరెడ్డి, చెక్కా వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## సి, డి గ్రేడ్ విద్యార్థులకు ఉత్తీర్ణత శాతం పెంచాలి

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** ఏప్రిల్‌లో జరిగే పదవ తరగతి పరీక్షలకు ఇప్పటి నుంచి ఓ ప్రణాళిక ద్వారా చదువును నేర్పించి వెనుకబడిన సి, డి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్క ఉపాధ్యాయులు కృషిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో కోర్సు డైరెక్టరు గంగుల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. 50 రోజుల విద్యాప్రణాళిక ప్రకారం ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు సంబంధించిన పరీక్షలను ప్రణాళికబద్దంగా నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే రివిజన్ టెస్టులు ప్రారంభమయ్యాయని వాటి అనంతరం సమీక్ష నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టులోను విద్యార్థులు పాస్ అయ్యేవిధంగా అయా సబ్జెక్టు ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అయా సబ్జెక్టు టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి వారి భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలంటే పదవ తరగతిలో మంచిమార్కులు సాధించేందుకు కృషిచేయాల్సిన అవసరం ఉందని వారికి తెలియజేయాలన్నారు. జిల్లా సైన్స్ అధికారి సుందరం, జిల్లా కో-ఆర్డినేటరు సుబ్బారెడ్డి, రిసోర్స్‌పర్సన్ నాగేంద్రకుమార్, మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, నరేంద్ర, శేషఫణి, ప్రేమీల లు జిల్లాలోని హాజరైన అన్ని పాఠశాలల సబ్జెక్టు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.



## 'వైసీపీ హాయంలో సంక్షేమ పథకాల జాతర - ఎమ్మెల్యే కాటసాని'

**కనకాద్రిపల్లె(కొలిమిగుండ్ల), ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత మునుపెన్నడూ లేని విధంగా గడప గడపకూ సంక్షేమ పథకాల జాతర కొనసాగుతోందని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో ఆ గ్రామ వైసీపీ నాయకులు డా.దస్తగిరి, మాజీ వైస్ ఎంపిపి చంద్రశేఖరరెడ్డి, చెక్కా వెంకటరాముడు తదితరుల ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతల ఇతర వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, జడ్పీచైర్మేన్ గారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. పథకాలను అందని వారిని గుర్తించి, వారికి అందాల్సిన ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు నేరుగా వారి వద్దకు చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డిదని ఎమ్మెల్యే కాటసాని పెర్కొన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సుబ్బరాజు, తహశీల్దార్



ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, జడ్పీచైర్మేన్

ఆల్‌ఫ్రేడ్, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, సర్పంచ్‌లు మొలక రాజారెడ్డి, ఎర్రగుడి కంబగిరిస్వామి, వెంకటేశ్వరరెడ్డి, ఈశ్వరయ్య పలువురు వైసీపీ నాయకులు, వెటర్నరీ డా.పద్మావతి, హార్టికల్చర్ ధరణి, అర్‌డబ్ల్యూఎస్ ఏఇ సుబ్రమణ్యం, ఎఇఒ నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భవిషత్తులో గృహా సారధులదే కీలకమైన పాత్ర -ఎమ్మెల్యే శిల్పా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**వెలుగోడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** భవిషత్తులో ప్రభుత్వంలో కీలక పాత్ర గృహా రథసాదులదేనని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయా లేదా అని పర్యవేక్షించాల్సి వస్తుందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గ్రామాలకు చెందిన గహా రథసారధులకు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మా నమ్మకం నువ్వే జగన్ అను విన్నూత రీతిలో ప్రతి ఒక్కరు రాబోవు 2024 ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా అందరి సహాయ సహకారాలు ఇంత వరకు ప్రజలకు అందిన పథకాల గురించి ప్రతి గడపకు చేరవేయాలని ఆయన తెలిపారు. ఎవరికైన ప్రభుత్వ పథకాలు చేరకుండా ఉంటే వారి ఒక్క సమస్యను తక్షణమే పరిష్కారించే విధంగా అధికారులకు సమాచారం ఇచ్చి పరిష్కారానికి చర్లఉ తీసుకోవాలని ఎమ్మెల్యే వారికి దశదిశా నిర్దేశ్యం చేశారు. ఈ కార క్రమంలో నియోజకవర్గం శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, సర్పం చ్ వేల్పుల జైపాల్, యం.పి.పి.లాలం రమేష్, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్, సింగిల్ విండో చైర్మన్లు, ఎం.పి.టి.సి.లు, సచివాలయ కన్వీనర్లు, గృహా సారధులు, పాల్గొన్నారు.

## అట్టహాసంగా జరిగిన ఎద్దుల బండ లాగు పోటీలను ప్రారంభించిన కోట్ల



రాష్ట్ర స్థాయి ఎద్దుల బండలాగు పోటీలను ప్రారంభిస్తున్న టీడీపీ నేత కోట్ల

**కోడుమూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీచౌడేశ్వరీ దేవి తిరుణాలను పురస్కరించుకొని స్థానిక భూమాత రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి వృషభరాజముల (ఎద్దులు) బండ లాగు పోటీలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలను తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, యువనేతలు కోట్ల రాఘవేంద్రారెడ్డి, కోట్ల కౌశిక్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ పోటీలను ప్రారంభించేందుకు వచ్చిన కోట్లకు స్థానిక భూమాత రైతు సంఘం నాయకులు, టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర కోట్ల విగ్రహానికి కోట్ల రాఘవేంద్రారెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆ తరువాత పట్టణ పురవీధుల గుండా భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో బాణ సంచాలు పేల్చుతూ నేతలకు పూల వర్షం కురిపించారు. అలాగే గ్రామీణ స్థాయిలో నిర్వహించే నృత్యాలు, కోలాటాలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. వారితో టీడీపీ శ్రేణులు ఆటలు ఆడుతూ ఎంతో సరదగా చిందులు వేశారు.

**అలరించిన ఎద్దుల బండలాగు పోటీలు :** రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల నుంచి భారీగా బండలాగు పోటీలకు వృషభరాజములు వచ్చాయి. మొదటి రోజున జరిగిన బండలాగు పోటీలను తిలకించేందుకు ఆయా గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. ఎద్దుల పోటీలను ప్రారంభించిన కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అనంతరం జనం ఉద్దేశించి మాట్లాడారు. జాతర సందర్భంగా జరిగే ఎద్దుల పోటీలు గ్రామీణ స్థాయి సంప్రదాయాలను గుర్తు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు భాగ్యరత్న, రైతు సంఘం నాయకులు కె.మధుసూదన్‌రెడ్డి, టీడీపీ శ్రేణులు కె.హేమాద్రిరెడ్డి, మాజీ సర్పంచులు సీ.బీ లత, కె.యి రాంబాబు, ఎం.విష్ణువర్దన్‌రెడ్డి, కె.యి మల్లికార్జున గౌడ్, ఆంద్రయ్య, కె.యి రాఘవేంద్రగౌడ్, గుంతకంటి వేణుగోపాల్‌రెడ్డి, ఎల్లప్పనాయుడు, గోపాల్‌నాయుడు, లింగం లక్ష్మయ్యశెట్టి, బడెసాగౌడ్, ఎల్.ఐ.సి శివరాముడు, తిరుమాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ, యర్రగుంట్ల, దీబగుంట్ల ఇంటర్ కళాశాలల అకస్మిక తనిఖీ

### ఇంటర్ పరీక్షల్లో ప్రతిసెంటర్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి - ఇంటర్ ఆర్జేడి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఇంటర్ ఆర్జేడి రవి

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** నంద్యాల కర్నూలు జిల్లాల్లో ఇంటర్ కళాశాలల్లో విద్యార్థుల పరీక్షల పనితీరుపై ఇంటర్ ఆర్జేడి ఎస్ రవి సోమవారం అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆళ్లగడ్డ, దీబగుంట్ల, యర్రగుంట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న నాడు నేడులో జరుగుతున్న అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించి ప్రిన్సిపాళ్ళకు నాణ్యతలో లోటు లేకుండా పనులు నిర్వహించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఇంటర్‌పరీక్షల ప్రిపరేషన్ విధానంపై అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కర్నూలులోని ఆర్ఐఒ గురువయ్యశెట్టి అధ్వర్యంలో డివిఇఒలు జమీర్‌పాషా, పగిడి వెంకటరామన్, మాజీ ఆర్ఐఒలు పరమేశ్వర్‌రెడ్డి, శంకర్‌నాయక్ అధ్వర్యంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 20వ తేది నుంచి ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు, 26 నుంచి రెగ్యులర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అందుకు సంబంధించి పరీక్షల ఏర్పాట్లకు ఈనెల 10వ తేదిలోగ అన్ని పరీక్ష కేంద్రాల సెంటర్లలో ప్రాక్టికల్స్ నిర్వహించే ల్యాబ్‌లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అదేశించారు. ఫర్నిచర్, లైటింగ్, తాగునీరు. టాయిలెట్స్ వంటి వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు సరిచూసుకోవాలని అదేశించారు. ప్రతిపరీక్ష కేంద్రాల్లో ప్రతి విద్యార్థికి పరీక్షరాసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. ఇంటర్ పరీక్ష ఏర్పాట్లలో విజిలెన్స్ తనిఖీలు ఉంటాయని తెలిపారు. ఈసమావేశంలో డిఇసి మెంబర్స్ హైపర్ కమిటీ, డిస్ట్రిక్ బల్క్ ఇన్‌చార్జి, త్రిమెన్ కమిటీ మెంబర్లతో ప్రత్యేకంగా సమావేశమై పరీక్షలు జరిగే విధానంపై చర్చించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ నాగభూషణ్‌రెడ్డి, పద్మావతి, కృష్ణయ్య, సంబంధిత అధ్యాపకులు పాల్గొన్నారు.

## చౌడమ్మ సన్నిధిలో కుడా చైర్మన్ కోట్ల హర్ష పూజలు



శ్రీ చౌడేశ్వరీ దేవి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

**కోడుమూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** పట్టణంలో వెలసిన శ్రీచౌడేశ్వరీ దేవి తిరుణాల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా సోమవారం కోడుమూరు వైసీపీ సమన్వయకర్త, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అమ్మవారి సన్నిధికి వచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా ఆయన వైకాపా శ్రేణులతో పట్టణ పురవీధుల గుండా భారీ ప్రదర్శనతో ఆలయంకు చేరుకొని అమ్మవారి సన్నిధిలో సంప్రదాయ పద్దతులతో విశేషంగా పూజలు గావించారు. కుడా చైర్మన్ కోట్ల హర్ష ఆలయంకు రాగానే ఆలయ కమిటి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈయన వెంట కోడుమూరు జడ్పీటీసీ సభ్యుడు బరుసు రఘునాథ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, వైకాపా నాయకులు జీతూరి ప్రవీణ కుమార్, కరెంట్ మల్లారెడ్డి, రవికుమార్‌రెడ్డి, రమేష్ నాయుడు, బొర్రెల్లి సోమన్న, బి.వెంకటేశ్వర్లు, కట్టెల శ్రీను, మక్బుల్, బోయ హనుమంతు, డిష్ రవి, జీతూరి ప్రసాద్, లక్ష్మీప్రసాద్, మాదులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టికి ప్రజలకు వారధిలాంటి వారు గృహసారథులు-కాటసాని



**కోవెలకుంట్ల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త** వైసిపి పార్టి ప్రజలకు వారధిలాంటివారు గృహసారథులని యంయల్ఎ కాటసానిరామిరెడ్డి అన్నారు. సోమవారము సంజామల మండలంలోని గిద్దలూరు గ్రామంలో వైసిపి గృహసారథులుగా నియమించబడ్డ వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భముగా ఏర్పాటు చేసిన సమావేశములో యంయల్ఎ మాట్లాడుతూ జగనన్న ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరవేయాల్సిన బాధ్యత గృహసారథుల మీద ఉందన్నారు. సంజామల మండలంలో 192మంది వాలంటరీలకు 384మంది గృహసారథులను నియమించామని చెప్పారు. అందుకు మీరు ప్రజలకు పార్టి మధ్య వారధిలాంటివారని చెప్పారు. అందుకు మన ముఖ్యమంత్రి కోరిన విధముగా వైనాట్ 175 అనే దాని చేసి చూపించాలని కోరారు. 2024 ఎన్నికల అఖండమైన మెజార్టితో గెలిపించాలని కోరారు. 384మంది తో పాటు మండలంలోని 11గ్రామాల్లో 36మంది కన్వీనర్లు ఉంటారని చెప్పారు. మన మళ్లి అధికారములోకి వస్తున్నాము సియం జగన్ మోహన్‌రెడ్డి రెండవ మారు ప్రమాణ స్వీకారము చేస్తారని చెప్పారు. జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో తెలుగు దేశం నాయకులకు భయం పుట్టుతున్నది చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు రావాలంటే వైసిపి పార్టి మళ్లి అధికారములోకి రావాలని చెప్పారు. ఈకార్యక్రమంలో గుండంసూర్యప్రకాశ్‌రెడ్డి, రెడ్డిపల్లె సూర్యనారాయణరెడ్డి, అల్వకొండ బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**అవుకు, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని చెర్లోపల్లె గ్రామానికి చెందిన ఆవుల సుధాకర్(45) అనే వ్యక్తి అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే ఆవుల సుధాకర్‌కు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ముగ్గురు కుమార్తెలకు పెళ్లిళ్లకు కొంత అప్పు చేయడంతోపాటు అతనికి కడుపునొప్పి మరియు గుండె జబ్బు సమస్యతో బాధపడుతుండేవాడు. దీంతో అతను జీవితం పై విరక్తి చెంది ఆదివారం రాత్రి వాస్మల్ తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. ఇది గమనించిన స్థానికులు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం మృతి చెందినట్లు చిన్న కుమార్తె సుధా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ జగదీశ్వరరెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

## దేవస్థాన భూములను కబ్జాచేసిన పోలీస్ కానిస్టేబుల్

### - కలెక్టరుకు ఫిర్యాదుచేసిన గ్రామ ప్రజలు, దేవస్థానం సభ్యులు

**నంద్యాల, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలోని ప్యాపిలి గ్రామ పరిధిలోని వెంగన్న బావి అంజనేయస్వామి దేవస్థానం ఆలయ భూములు మరియు సత్రాన్ని పోలీస్ కానిస్టేబుళ్లు ఇద్దరు కబ్జాచేశారని దేవస్థానం సభ్యులు, గ్రామ ప్రజలు నంద్యాల జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్‌కు సోమవారం స్పందన కార్యక్రమంలో అర్జీలు అందజేశారు. కాపాడాల్సిన వారే కబ్జాలకు పాల్పడితే మా గోడు ఏవరికి చెప్పాలంటూ కలెక్టరుకు తెలిపారు. దాదాపు సత్రం స్థలం 15 సెంట్లు, పొలం 3.75 ఎకరాలు కబ్జాకు గురైతే పట్టిం చుకునేవారు కరువయ్యారన్నారు. 300 సంవత్సరాల క్రితం వెంగన్న అనే భక్తుడు అంజనేయస్వామి దేవాలయానికి విరాళంగా అందజేశారు. ఈస్థలాన్ని అధికార అహంతో కబ్జాచేసి పాసుపుస్తకాలు కూడ పుట్టించుకున్నారని దయచేసి ఆలయ భూములను, స్థలాలను కాపాడాలని కోరుతూ జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. దీనిపై తగిన విచారణ చేసి న్యాయం చేయాలని వారు కలెక్టరుకు విన్నవించారు. న్యాయం చేయాలని కోరిన వారిలో పలువురు గ్రామ ప్రజలున్నారు.

## 2024లో బిజెపి అధికారంలోకి రావడం తధ్యం

### - బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు

**ఆలూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** రానున్న 2024 ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం తధ్యమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులను, పరిశ్రమలను విస్మరించి రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి లేకుండ చేశారన్నారు. పరిశ్రమలు పెట్టడానికి అవకాశం ఉన్నా ఏర్పాటు చేయలేదన్నారు. రాష్ట్రంలో రూ.8.65కోట్లు మంజూరు చేసి హైవే రహదారులను నిర్మించామన్నారు. అన్ని రాష్ట్రాల్లో రాజధానులు ఏర్పాటు చేస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం ఎలాంటి రాజధాని ఏర్పాటు చేయలేదన్నారు. ఆలూరు ప్రాంతంలో వేదావతి ప్రాజెక్టు నిర్మాణం కూడా పూర్తి చేయలేదన్నారు. పరిశ్రమలకు అనుగుణంగా ఉన్నా రాష్ట్రప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. పోలవరం తప్ప మిగతా ప్రాజెక్టులు వైసిపి, టిడిపి అధినేతలకు కనిపించవా అని ప్రశ్నించారు. రాయలసీమ నుంచి ముఖ్యమంత్రులు ఉన్నా సీమ అభివృద్ధి మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. 2024లో బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.10వేల కోట్లు విడుదల చేసి రాయలసీమను అభివృద్ధి చేసి రతనాల సీమగా మారుస్తామన్నారు. జిల్లాలో హైకోర్టు ఏర్పాటుకు బిజెపి సానుకూలంగా ఉందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్ర, బిజెపి జిల్లా అధ్యక్షుడు రామస్వామి, సీనియర్ నేతలు రవీంద్రరావ్, కునిగిరి నీలకంఠ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్, చిదానంద, ఆలూరు ఇంచార్జ్ వెంకటరాముడు, ఆచారి పాల్గొన్నారు.

## పూర్ణాహుతి హోమంతో ముగిసిన ఎల్లమ్మ బార్తాల పున్నమి వేడుకలు



**కర్నూలు రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెంకాయపల్లె గ్రామ సమీపాన వెలసిన వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారి వేడుకలు శనివారం గణపతి పూజతో ప్రారంభమై సోమవారం రోజున పూర్ణాముతి హోమంతో ముగిశాయని వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు, ఆలయ ఈఒ ఎన్ సీతారామిరెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు మాట్లాడుతూ ఈసారి అమ్మవారి జన్మదినం ఆదివారం రోజు రావడంతో ఎన్నో వేల మంది భక్తులు దాదాపుగా కిలోమీటర్ మేర క్యూలైన్‌లో నిల్చోని అమ్మవారిని దర్శనం చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, చిన్నయ్య, ఎల్లరాజు, బాలు, నారాయణ, దేవాదాయ శాఖ సిబ్బంది సాయికుమార్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు సైనికుల్లా పనిచేయాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధాకర్

**సిబెళగల్, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు సైనికుల్లా పనిచేయాలని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన సిబెళగల్‌లోని మండల పరిషత్ కారాలయం ఆవరణంలో ఎంపిపి బొంతల మునెప్ప అధ్యక్షతన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహసారథలు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు అందరు కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు గుర్తు చేస్తూ ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారందరికి అందేలా ప్రతిఒక్కరు కృషి చేయాలని ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వం పై ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం చేస్తున్న ఆరోపణలు సరికాదని వచ్చే 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు సందే గిరిజోన్, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమపై వివక్షతను చూపుతున్న అధికార ప్రతిపక్షపార్టీల వైఖరీ గర్హనీయం

### -రాయలసీమ సాగునీటి సాధన సమితి

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** రాయలసీమ ప్రాంతానికి నికర జలాలు ఉన్నప్పటికి స్థిరికరణ ప్రాజెక్టులు లేక దశాబ్దాలుగా సగం నీరు కూడ వాడుకోలేని దుస్థితిలో రాయలసీమ సమాజం ఉదని ఇంకా ఏడారి కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల్లోని సమితి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాల చరిత్ర ఉన్న కెసికెనాల్‌కు కేవలం సుంకేశుల దగ్గర 1.2 టి.ఎంసి ల నీరు మాత్రమే నిల్వచేసుకునే అవకాశం ఉందని ఆయకట్టు స్థిరీకరణకు గుండ్రేవుల రిజర్వాయర్, తుంగభద్ర ఎగువ, దిగువ సమాంతర కాల్వలకు వేదవతి ఎత్తిపోతల పథకం, సిద్దేశ్వరం అలుగు సాధన కోసం అనేక ఉద్యమాలు జరిపామని పేర్కొన్నారు. ప్రజల అకాంక్షల పట్ల అధికార, ప్రతిపక్ష నాయకులు ఏమాత్రం చిత్తశుద్ది చూపలేదని విమర్శించారు. రాయలసీమ సమాజం పట్ల అధికార ప్రతిపక్ష నాయకులు మొద్దునిద్రపోతు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అధికార పక్షంతో కలిసి రాజకీయ పార్టీలన్ని పోలవరం, అమరావతి, మూడు రాజధానులు, విశాఖ ఉక్కులమీదే గళం వినిపిస్తున్నారే కానీ కరువుతో సహజీవనం చేస్తు వలసల దారిపట్టిన రాయలసీమ సమాజం గురించి వారి బాగోగుల గురించి పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అధకార ప్రతిపక్ష నాయకులు రాయలసీమపై దృష్టిపెట్టాలని వారు కోరారు.

